

బ్రతి ఉండడానికి సముద్రమూ, విజువిచిది సినిమా హాళ్ళూ, ఓ రెండు కాలేజీలూ, పార్కులూ వగైరా ఉన్న ఓ వూళ్ళో టూకీగా జామునవాయుగా కెరటాల్లాంటి జుత్తుతో ఓ అబ్బాయి. సదరు అబ్బాయి అందరు అబ్బాయిల్లాగే ఓ అమ్మాయిని ప్రేమించేశాడు ద్వితీయ వీక్షణంలోనే. ఎటొచ్చీ ఆ అమ్మాయిమాత్రం ఈ అబ్బాయిని ప్రేమించెయ్య లేదు ఇతనెవరో పేరేమిటో తెలీదుకాబట్టి. అబ్బాయికీ తెలీదు. ఆ అమ్మాయిపేరు సంధ్యని. అందుకని ఏ పేరు సరిపోతుందాని ఇంగ్లీషు సినిమాలు తెగ చూస్తాడు కాబట్టి పేర్లన్నీ తిరగేసి చివరకు 'ప్రిగిజా ఆఫ్ ది ఈస్ట్' అనుకుని ఊరుకున్నాడు ఓ వారం రోజులు.

సారథి అనబడే ఆ అబ్బాయి యూనివర్శిటీలో ఎమ్మెస్సీ ప్రీవియస్ చదువుతున్నాడు ఇంట్లో పనీ, పనికి ఆఫీసులూ ఖాళీ క్లేవు కాబట్టి.

ఒకసారి సినిమాహాల్లోనూ, మరోసారి బీచ్ లోనూ అదే అమ్మాయిని అంటులో బాగా హీరోయిన్ లక్షణాలున్న అమ్మాయిని చూసేసరికి ఓహో ప్రేమించెయ్యాలిగావాల్ను అనుకొని అప్పటిసరి ప్రేమించేశాడు సారథి.

సారథి కిది మొదటి అనుభవం కాబట్టి అలనాడు దేవదాసూ, శ్రీనూ, వెంకటరంగయ్యా మొదలైన వారి రచనలున్న ప్రణయగ్రంథాల్లో చెప్పబడినట్టు సుప్రసిద్ధమైన ప్రేమికులు మొదట సహనం అలవరచుకోవాలని వారంరోజుల వరకూ ఈ వార్తని ఆఖరికి క్రిష్ణకికూడా చెప్పకుండా ఉంచాడు —

చివరికి ఉండలేక క్రిష్ణరూముకొచ్చి స్టూలు కాలిరు చివరతో రెండుసార్లు దాని కన్నీరుని తుడిచేసుకుని, మూడుసార్లు చీదేసి, ఒకసారి జుత్తు చెరిపేసుకుని మళ్ళీ దువ్వేసుకున్నాడు.

అంతవరకూ బాగానేఉన్న సారథికి అంతలోనే ఏమొచ్చిందన్నట్లు చూశాడు క్రిష్ణ అమాటే అంటూ.

“ప్రేమించాన్రా......అమ్మాయిని” అన్నాడు సారథి ఆ మాటకోసమే ఎదురు చూస్తున్నట్లుగా.

తెరిచిన నోరు తెరిచినట్టే ఉంచేశాడు క్రిష్ణ అలా ఐదు నిమిషాలవరకూ. ఇప్పటివరకూ ఒక అమ్మాయినీ ప్రేమించని దౌర్భాగ్యుడు ఇలా హఠావిడిగా ప్రేమించెయ్యడం ఏమిటా, అందులో అమ్మాయినీ అని చివరికి తేప్పరిల్లాడు క్రిష్ణ.

“ఎవర్రా?......ఎప్పుడు?.....ఎందుకు?..... ఎలా?......ఎన్నిసార్లు?”

“అవున్రా అనూరాధ......”

బాంబు పేలినట్టు ఉలిక్కిపడ్డాడు క్రిష్ణ.

“బాబోయ్......ఒరే.....ఒరే సారథీ, అన్యాయం, ద్రోహంరా, మిత్రద్రోహం. అనూరాధన్రా, అందులో నేను ప్రేమించిన అనూరాధని ఘోరం”

భరతనాట్యం చేస్తున్న క్రిష్ణని చూడగానే సారథి పేథటిక్ వీక్నెస్ అంతా ఎటో ఎగిరిపోయింది. డాన్సు చేస్తున్న క్రిష్ణని ఆపి కేంప్‌కాట్‌మీద జాగ్రత్తగా కూర్చోపెట్టి గ్లాసెడునీళ్ళిచ్చాడు సారథి.

“ఒరే చిట్టి మన వచ్చే ట్రాఫిక్ లో కేమి ప్రమాదం లేదుకాని, అనూరాధని కాదురా ప్రేమిం




చింది. అనూరాధతో తిరుగుతుంది సన్నగా, పొడుగ్గా, రింగులు పెట్టుకుని గ్రీన్‌హవాయిషూస్ వేసుకుని, పైకి కట్టిన రెండు జడలూ, పెద్ద బోర్డరు ఎర్రరంగు పరికిణీ, సంపెంగరంగు బ్లౌజుమీద తూడేసి గులాబీల ఓణీ ...."

"అయిందా ఇంకా ఉందా. ఇంతకీ నువ్వు ఇన్నాళ్ళకి అమ్మాయినంటూ ప్రేమించావుకనుక నన్నేమిటి చెయ్యమంటావ్" క్రిష్ణ పార్థుడి సారథిలాగా అడిగాడు.

"ఏమిటి చెయ్యటమేమిట్రా డామిట్! కాస్త సలహా ఇవ్వవూ మరి?"

"నీ ఏడుపేదో నువ్వేడవక మధ్య నాగ్గూడన్నేమిట్రా బడుద్ధాయ్!"

"ఏడ్చాన్రా......ఏడ్చి ఏడ్చి చివరికి నువ్వు ఇప్పటికి చాలమంది అమ్మాయిల్ని ప్రేమించి ఏడ్చావుకదా, మంచి ఎక్స్‌పీరియన్సు గల్రా ఉన్నవాడివి—"

"......సలహా ఇవ్వమంటావ్. సరే ఫీజు బోల్డెంత అవుతుంది. ఆ అమ్మాయి తిరిగి నిన్ను ప్రేమించుట గ్యారంటీ ఇవ్వబడును."

"థాంక్స్యూ."

"సరే ఇవాళే మీ నాన్నగారికి చెప్తాను పోయి అమ్మాయిని చూసుకోండని."

"సరే......అరె...... ఒరేయ్ అపని మాత్రం వద్దు. ముందు నామని ఐపోతుంది. ఇదిగా నీ సలహా బోడి సలహా?"

"లేకపోతే నీ మొహానికి ప్రేమేమిట్రా వెధవాయ్."

"ఈసారి సీరియస్‌గా చెప్తున్నాను. ఆ అమ్మాయిని సీరియస్‌గా ప్రేమిస్తున్నాన్రా. ఆ అమ్మాయి వారంరోజుల్లోగా నాతో మాట్లాడకపోతే చిటికెడు పొటాషియమ్ సైనైడు చాలు."

"అదేదో ఇంటికిపోయి చేసుకోగాని ఇక్కడ నాకుమాత్రం ఆత్మహత్య చేసెయ్యకు."

"నీ రూములోనే చేసుకుంటాను."

"లేబరేటరీనుంచి రూమువరకు మోసుకు రావటమెందుకూడదండుగ. అదికూడా తర్వాతచూద్దాం కాని కాలేజీకి కదులు వెధవది ఫస్టవరు ఒక్కనిమిషంఆలస్యమైనా ఏమేండెస్తారు ప్రొఫెసరు!"

ఇద్దరూ కాలేజీకి బయల్దేరారు.

క్లాసులోకూడా పరాగ్గానే ఉన్నాడు సారధి. ఏదో చెప్తూ ప్రొఫెసరు "ఈజ్ ఇట్ క్లియర్" అంటే తనకే అనుకుని "ఎస్ సర్ ఈజ్ ఇట్ క్లియర్" లేచి అనేశాడు సారథి. క్లాసంతా గొల్లుమంది. చాలాదూరం వచ్చిందే వీరి వ్యవహారం అనుకున్నాడు క్రిష్ణ క్లాసులో వాడి వాలకం అదీ చూసి.

"ఒరే నువ్వు నిజంగా ప్రేమిస్తున్నావ్రా?" అని అడిగాడు క్రిష్ణ సారధిని మర్నాడు.

"సీతోడు, నీ 'ఏళ్ళైదో'సారి ప్రేమించిన అమ్మాయిమీద ఒట్టురా."


"ఐతే నే పని చెప్తా చేస్తావా?"

"ఏమిటి?"

"సీరియస్‌గా ఒక ఉత్తరం రాసెయ్"

"అయ్య బాబోయ్. ఇంకేమైనా ఉంది? ఇంతకు ముందు వాళ్ళ కాలేజీలో ఎవడో ఈ పని చేస్తే దేహశుద్ధి చేయించేసింది."

74-వ పేజీ చూడండి




ప్రారంభం అందుకోగానే అభిమాన ప్రేక్షకుల వద్దనుండి ప్రశంసలతో కూడిన ఉత్తరాలు ప్రతి నటీ నటులకు రావడం సహజం. నాకు కూడా రోజూ కనీసం పాతిక ఉత్తరాలకి తక్కువ లేకుండా గత ఏడు సంవత్సరాలుగా వస్తూనే ఉన్నాయి.

వీటన్నిటికీ ఎంతవరకూ సమాధానాలు ఇవ్వగలిగేనో, ఆ ఉత్తరాలు నాపై ఎటువంటి ప్రభావాన్ని కలుగజేశాయో తెలియజేయడానికి ఈ వ్యాసం వ్రాస్తున్నాను.

నా మొదటి చిత్రం "పుట్టిల్లు" విడుదలైన సందర్భంలో అభిమానులవద్దనుండి పది పన్నెండు ఉత్తరాలు వచ్చినవి. ప్రతి ఉత్తరంలోనూ "ఆంధ్ర నర్గిస్‌గారూ! పుట్టిల్లు చిత్రం దెబ్బ తిన్నా, మీ నటన మాత్రం బాగుంది. ఆ చిత్రంలో మీ నటన చూస్తే, ఒక కొత్త నటి నటిస్తుందనే అభిప్రాయమే కలుగలేదు. మీరు తప్పకుండా అభివృద్ధిలోకి వస్తారు" అని ప్రేక్షకులు తమ అమూల్యమైన అభిప్రాయాలు తెలియజేశారు. ఆ పది ఉత్తరాలూ నాపై ఎటువంటి ప్రభావాన్ని కనబరచాయో తలుచుకుంటే నా మనస్సు ఉప్పొంగిపోతూంది. ప్రతి తారకు తన మొదటి చిత్రం ఎంతవరకూ విజయవంతమవుతుంది అనే ఆందోళన ఉంటుంది. చిత్రం విజయవంతమైతేనేగాని, కొత్త తారలకు సామాన్యంగా పేరు రావడం కష్టం. తన భవిష్యత్తును తీర్చి దిద్దేది మొదటి చిత్రమే.

ఇక్కడ "పుట్టిల్లు" చిత్రం చూసిన ప్రతివారూ చాలా బాగుందని అనటంతోనే ఎంతో ధైర్యంగా ఉన్నాను. ఆ చిత్రం విడుదలైనరోజు మా నాన్నగారూ, తమ్ముడూ వెళ్ళారువెళ్ళి ప్రేక్షకుల మధ్య కూర్చుని స్వయంగా వారి అభిప్రాయాలు తెలుసుకుని వచ్చారు. చిత్రం ఫెయిల్ అయిందని వినగానే నా గుండె రెండుటో ఒక్కసారిగా దడ దడ లాడాయి. నా భయం అంతా "ఏ మాత్రం నటనానుభవంలేని కొత్త తారతో చిత్రం తీశారు. అందువల్లనే ఫెయిల్ అయింది" అనే అపకీర్తి వస్తుందేమోనని.

మా నాన్నగారు ప్రజాభిప్రాయం తెలియజేయగానే కొంత సంతోషించాను. ప్రేక్షకులు మాత్రం "కొత్త అమ్మాయి అయినా చక్కగా నటించింది" అనే ప్రజాభిప్రాయం తెలియజేయగానే కొంత సంతృప్తి చెందాను.

ఆ సమయంలోనే పది ఉత్తరాలు వచ్చాయి. ఒక్కొక్క ఉత్తరంలోని ప్రతి అక్షరం చదివాను. ఒక విచిత్రమైన అనుభూతి నాలో కలిగింది. సంతోషం, ధైర్యం, ఆనందం నాపైన నాకే ఆత్మ విశ్వాసం, పట్టుదల యిన్నీ ఒక్కసారిగా నన్ను ఆవరించాయి. అప్పుడే పెద్ద తారగా అయిపోయినట్లు భావించుకుని మురిసిపోయాను. ఒక్కొక్క ఉత్తరంలోని ప్రతి అక్షరం నాలో విపరీతమైన "ఆత్మ విశ్వాసం" కలుగజేసింది. నిష్పక్షపాతంగా తెలియజేసిన వారి అభిప్రాయాలు నా భవిష్యత్తుకు ఆశీర్వచనాలుగా భావించాను.

తరువాత కీర్తిశేషులైన హెచ్. ఎమ్. రెడ్డిగారు తమ చిత్రం "వద్దంటే డబ్బు" తెలుగు, తమిళం చిత్రాలకి నన్ను బుక్ చేసుకున్నారు. ఆ చిత్రం కూడా విజయవంతం కాలేదు. అయినా మొదటి చిత్రంలో సంపాదించుకున్న పేరు మాత్రం పోగొట్టుకోకుండా "అంతకంటె బాగా నటించాను" అని అనిపించుకున్నా.

ఆ తరువాత వరుసగా "వదినగారి గాజులు", "దొంగరాముడు", "మిస్సమ్మ", "మా గోపి" చిత్రాలు విడుదలైనవి. ఫేన్ మెయిల్ సంఖ్య బాగా పెరిగింది. ప్రతి ఉత్తరంలోనూ "అక్కయ్యా! మీరు ప్రతి చిత్రంలోనూ నటనలో ఒక్కొక్క మెట్టు పైకి వెళ్ళుతున్నారు" అని అభినందనలు అందుతూండేవి. "మీ అందమైన ఫోటో ఒకటి పంపించండి" అని కోరుతూండేవారు అభిమానులు.

నా అభివృద్ధికి ముఖ్య కారకులైన అభిమానులకు తప్పకుండా ఫోటోను పంపడం, స్వహస్తంతో ప్రత్యుత్తరాలు ఇస్తూండడం చేస్తూండేదాన్ని. షూటింగ్ లేని రోజున ఆ నెలలో వచ్చిన ఉత్తరాలన్నిటినీ ముందు వేసుకొని కూర్చుని, వీలైనంత వరకు ప్రతి ఉత్తరానికి జవాబులు యిచ్చేదాన్ని. ఈ ఆచారం సక్రమంగా ఆరు సంవత్సరాలు కొనసాగింది.

ప్రస్తుతం ఒక ఏడాదిగా ఫోటోలను పంపడం మానివేశాను. కొంతకాలం ప్రింటింగ్ పేపర్ దొరకకపోవడం ఒక కారణం. కొందరు (అభిమానులు తమకు పంపిన ఉత్తరం ఫోటోలు తీసుకుని, సినిమాలలో నటించాలనే అభిలాషతో తిన్నగా మద్రాసుకి, మా యింటికి రావడం సాగించారు. ఒక అమ్మాయి నేను వ్రాసిన ఉత్తరం, ఫోటో తీసుకుని, పెట్టె బేడాతో తిన్నగా టాక్సీలో మా వాకిట్లో దిగింది. ఆ సమయంలో నేను పువ్వులు కోస్తూ వాకిట్లో నిలబడ్డాను. ఆమె గబగబా గేటు తెరచుకుని చేతిలో పెట్టె పట్టుకుని లోపలకువచ్చి నన్ను చూసి "నమస్తే అక్కయ్యా!" అంటూ, ఆమె తన వూరూ, పేరూ చెప్పి, "మీరు రమ్మని ఉత్తరం వ్రాశారుగా! వచ్చేశాను. సినిమాలో వేషం ఇప్పించండి" అంది.

ఆ అమ్మాయి మాటలు వింటూంటే నాకు నవ్వూ, కోపం రెండూ వచ్చాయి. నేను రమ్మని ఆమెకు ఉత్తరం వ్రాయడమేమిటని ఆశ్చర్యపడ్డాను. ఇంతలో మా అమ్మ, నాన్నా అక్కడకు వచ్చి "ఏమిటమ్మా?" అని ప్రశ్నించారు. "జమునమ్మగారు సినిమాలో చేర్పిస్తాను రమ్మని వ్రాశారండి" అని జవాబిచ్చింది మళ్ళీ.

"నిన్ను రమ్మనమని మా అమ్మాయి వ్రాయడమేమిటి? ఏది మా అమ్మాయి వ్రాసిన ఉత్తరం చూపించు" అని అడిగారు మా నాన్న. "ఇదిగో" అంటూ ఆమె ఒక కవరు అందించింది.

సామాన్యంగా అందరి అభిమానులకూ ఇచ్చే జవాబే ఆమెకూ ఇచ్చాను. "మీ అభిమానానికి అభివందనాలు. ఇందులో ఫోటో పంపుతున్నాను" అని రెండే రెండు వాక్యాలు ఆ ఉత్తరంలో ఉన్నాయి.

"అమ్మాయీ! నీకు చదువువచ్చా? ఈ ఉత్తరంలో నిన్ను రమ్మని వ్రాసి ఉందా? అభిమానులకు జవాబు ఇచ్చినంత మాత్రాన పరుగెత్తుకుని మద్రాసు వచ్చేయడమేనా! పైగా ఆమె రమ్మని వ్రాశారని అబద్ధాలాడతావా?" అని నాన్నగారు ఆమెను మందలించి పంపించేశారు.


ఈ సంఘటన జరిగిన తరువాత కూడా నేను అభిమానులకు ఉత్తరాలు వ్రాయటం మానలేదు. కాని, మరొక సంఘటన జరిగింది. ఒక ఊరినుంచి ఒక కుటుంబం కుటుంబమే మా యింటికి పోట్లాటకు వచ్చారు. "మా అమ్మాయి మీ ఇంటికి వచ్చేసిందట" అని. రోడ్డుమీద నిలబడి సమరం సాగించారు. ఇలాంటి సంఘటనలు చాలా జరిగినవి. అందుచేత క్రమేపి "ఫేన్స్" కి పంపించడం తగ్గించాను. మరొక పద్ధతి అవలంబించాను.

మా ఇంటికి నన్ను చూడడానికి వచ్చే అభిమాన ప్రేక్షకులకు—అడిగిన వారందరికీ—తప్పకుండా ఒక ఫోటో సంతకంచేసి మరీ యిచ్చి పంపిస్తున్నాను. స్వహస్తంతో లిఖించబడే నా ఉత్తరాలను చూడ

73-వ పేజీ చూడండి

అనేక సంవత్సరముల అనుభవము

అందము * నిపుణత * ఆధునికత



నాణ్యము * చౌక * బందోబస్తు

గిరిధరలాల్ & కో (స్థాపితం: 1946)
పార్కు రోడ్ - విజయవాడ - 1.
Manufacturers of Iron Safes, Steel Cupboards, Cash Boxes etc.

సగం ధరకంటే తక్కువ
15 రోజులవరకే
10 సంవత్సరములు గ్యారంటీ
స్విస్ మేడ్
వాటర్-ప్రూఫ్

జ్యూయెల్ క్రోమ్ రు. 30.38
జ్యూయెల్ రోల్డు గోల్డు ,, 35.43
15 జ్యూయెల్ క్రోమ్ ,, 30.48
15 జ్యూయెల్ రోల్డు గోల్డు ,, 35.53


విరుగని మెయిన్ స్ప్రింగ్‌తో

17 జ్యూయెల్ క్రోమ్ రు. 110.58
17 జ్యూయెల్ రోల్డు గోల్డు ,, 110.63
21 జ్యూయెల్ క్రోమ్ ,, 120.68
21 జ్యూయెల్ రోల్డు గోల్డు ,, 130.73

విరుగని మెయిన్ స్ప్రింగ్‌తో

17 జ్యూయెల్ క్రోమ్ క్యాలెండర్ రు. 110.65
17 జ్యూయెల్ రోల్డు గోల్డు క్యాలెండర్ ,, 120.70
21 జ్యూయెల్ క్రోమ్ క్యాలెండర్ ,, 130.75
21 జ్యూయెల్ రోల్డు గోల్డు క్యాలెండర్ ,, 140.80

సైజు 10½ పోస్టేజి రు. 2/-



ASHOK WATCH HOUSE
1/5 BANAJI STREET, BOMBAY 1.

TEL

## చక్కని కథ

13-వ పేజీ తిరువాయి

"గొప్ప చిక్కే తెచ్చిపెట్టావు కదరా. మొదట నువ్వెవరో ఆ అమ్మాయికి తెలియాల్రా. నువ్వో పెద్ద నటుడివనీ, ఆతరువాత (రచనలు బుద్ధిగా తిరిగొచ్చేసినా) ఓ రచయితవనీ గట్టా తెలియాలి.... ఆ గొప్ప అయిద్యారా. ఈ దెబ్బతో ఆ రింగుల మ్మాయి నిన్ను లవ్‌చేసి పారేస్తుంది నువ్వు వద్దన్నా సరే.

"ఏమిట్రా అది?"

"మరిమొదటమనం ఒప్పందంచేసుకున్నఫీజు."

"అబ్బ వెధవ నస్పెన్సుతో చంపక అన లదేవిటో అఘోరించరా."

"—బ్బేఅదేంలాభంలేదు. ముందుకాంటీన్‌కిపద."

"నీతో ఒక చావుకాదురా కిష్టిగా"

ఇద్దరూ కాంటీన్‌కి దారితీశారు. అక్కడ రెండు రూపాయిలకి పన్నెండు నయాపైసలు తక్కువగా బిల్లు చెల్లించుకొచ్చాక తాపీగా సంగతి బయటపెట్టాడు క్రిష్న.

ఇద్దరు ఆ అమ్మాయి ప్రస్తుతం చదువుతున్న కాలీజీ మునలివిద్యార్థులే కాబట్టి ఓల్డు బోయిస్ ఎసోసియేషన్ తరఫున ఒక డ్రామా వేసి, అందులో సారధికి ప్రైజు కొట్టుకొచ్చే పోర్షన్ తీసుకుని తెగ షైనైపోతున్నాడు. మొదట అంతా విని ఎగిరి గంతేసి చివరకి చప్పగా చల్లారిపోయాడు సారథి.

"ఓస్....నాటకంలో ప్రైజువచ్చిన వాళ్ళం దర్నీ ప్రేమిస్తూ కూచుంటుందనుకున్నావేమిట్రా ఆ అమ్మాయ్. ఏరా నీ బుర్ర ఈమధ్య ఇంత ఒట్టి పోయింది."

"అబ్బ అది కాదురా అలా సాధ్యమైనంత వరకూ ఆ అమ్మాయి దృష్టి నాకర్షించాల్రా"

"ఓ. కే!"

నాటకంనాడు తెరసందులోనుండి ఆ అమ్మాయిని చూపించాడు సారథి క్రిష్నకి. కాని మధ్య ఎవడో బుర్రలేని వెధవాయ్ బుర్ర అడ్డుగా పెట్టటం వల్ల కనిపించలేదు. తరువాత నోట్లో గొలుసుపెట్టుకుని పువ్వులూ, తల్లో రిబ్బన్లూ, పువ్వులతో నహా ఫుల్‌బ్లోలో తయారైన అమ్మాయిని చూపించాడు. ఒక్కసారి పెంకులు రాలినట్టు ఫెళఫెళా నవ్వేసి సారథి వీపు చిట్లగొట్టేశాడు క్రిష్న.

"తర్వాత చెప్తాను" అన్నాడు మళ్ళీ సారథి ఏమీ అడక్కుండానే.

నాటకంలో నటిస్తున్నంతసేపూ అదే దృష్టి సారథికి. మధ్య ఎవరో చిన్నమ్మాయి పిలిస్తే ఎటో కాసేపు వెళ్ళి మళ్ళీ తిరిగొచ్చేసింది. ప్రైజు కొట్టాడు కాబట్టి ఆ అమ్మాయి వచ్చి "కంగ్రాచ్యులేషన్స్" చెప్పకూడదా అనుకుని ఆశతో చూశాడు; అలాటి ప్రమాదమేమీ జరగలేదు.

"ఆ అమ్మాయి పేరు సంధ్యరా. మన శర్మగాడు లేడూ! మహారాణీపేటలో వాడింటి వెనకాతలే సిల్లిల్లాన్లూ.శర్మగారింటికిరోజూతొమ్మిదింబావుకివస్తుందిలే కాలేజికి వెళ్ళేముందు. కావాలంటే ఎవరిదో వెదుకుతున్నట్టు వాళ్లిల్లు చూద్దాంలే. ఈలోగా ఆ అమ్మాయి ఎక్కడేనా కనిపిస్తే మాట్లాడెయ్. సీరియస్‌గా నీ ప్రేమని గురించి చెప్పెయ్"

"మరి చెంప సంగతి"

"చెప్పేసి పరిగెత్తుకొచ్చెయ్"

"మరి ఆ అమ్మాయి ఉద్దేశం ఎలా తెలుస్తుంది"

"మిగతాదంతా నేజానుకుంటాలెద్దూ. నేను వెనక్కి ఉండి నిన్ను తిట్టుకుంటుందో, జాలిగా నవ్వుతుందో ఏదో చూసి చెప్తాను."

ఒక ఆదివారంనాడు....

మధ్యాన్నం మూడూ ఇరవై రెండుకి మొద లెట్టిన టాయిలెట్ జాగ్రత్తగా నాలుగూ ఏభై ఐదుకి పూర్తిచేసాడు సారధి. ఇంతలో క్రిష్ణ వచ్చాడు సారథి ఇంటికి. వస్తూనే మొదట సారధివైపు చూసి నమస్కారంచేసి, "సారధి ఇంట్లో ఉన్నాడాండీ" అని తాపీగా అడిగాడు. సారధి క్రిష్ణవైపు వింతగా చూసి, "ఈమధ్య ఐడిఫెక్ట్‌గ్రటా వచ్చిందేవిట్రా కొంపదీసి" అడిగాడు.

గొంతుబట్టి సారథేనని పోల్చుకుని,

"హారి నువ్వేన్రా ఎవరో అనుకున్నాను. ముఖం మీద అంత బూడిదా, నీ పువ్వులస్లాకూ చూసే సరికి. అదిట్రా తయారయే విధానం? ఛఛ ఆ స్లాకు విప్పేయ్. సుబ్బరంగా 'ఫుల్‌వైట్'లో తయారవు. ముఖం మీద అంత పౌడరూ తుడిచెయ్. కావాలంటే 'లోషన్' పట్టించు. పదో, పన్నెండో వెంట్రుకలు లవ్‌లాక్‌లా ముందుకు లాగెయ్!" క్రిష్ణ డైరెక్షన్‌లో తయారయేసరికిమరోఅరగంట పట్టింది ఇద్దరూ బీచ్‌కి బయల్దేరేసరికి.

"ఒరే గుండె కొట్టుకుంటుందిరా?" నీరస పడిపోతూ అన్నాడు సారధి బీచి దగ్గరపడుతుంటే.

"సో నువ్వు ఇంకా బ్రతికే ఉన్నావన్నమాట. గుండె వారికే కొట్టుకొనును."

"ఇలాటి విట్లు ఓ రెండు చెప్పకూడదూ ఆ అమ్మాయిదగ్గర వేస్తాను."

"ముందు మాట్లాడుదూ చూద్దాం"

"అంత పిరికివాణ్ణనుకున్నావురా" అంటూనే అల్లంత దూరాన సంధ్యా అనూరాధా కనిపించేసరికి చప్పబడిపోయాడు.

"ఒరేకిష్టిగా మాటాళ్లేనురా,భయంవేస్తుందిరా."

"నీ మొహం శర్మగాడికి మెల్లగా ఇస్త్రీకొట్టి సంధ్య ఫోటో ఓటి సంపాయిస్తాగాని "సంధ్యా" వందనం చేస్తూ కూచో".

"క్రిష్ణా నా ప్రణయరథ సారథి ఆ పనేదో చెయ్యకూడదూ, నీకు పుణ్యముంటుంది"

"సంపాయిస్తాగాని ముందు సంధ్యతో నీ ప్రేమ సంగతి చెప్పెయ్"

"వెళ్ళక తప్పదంటావ్"

"......ంటాను."

"సరే"

ఇద్దరూ విడిపోయా రక్కడే.

సారధి వణుకుతున్న కాళ్ళతో మెల్లంగావారిం జేరం జేరి గొంతుసవరించుకుని "ఏవండీ" అన్నాడు. గొంతు లోంచి శబ్దం రాలేదు గాలితప్ప. మళ్ళీ ధైర్యంగా 'ఏవండీ' అన్నాడు. వెనక్కి తిరిగి చూశారు సంధ్యా, అనూరాధా.

అంతే.....

దాంతోపరుగుచ్చుకున్నాడుఅంతాచెప్పేశాననుకుని.

"మిల్కాసింగ్ గెడ్డం మీసం తీయించేసి ఇక్కడ పరుగు......ప్రాక్టీసుచేస్తున్నా డేవిటి?" అంది. వింతగా గడ్డానికి చూపుడువేలు ఆనిస్తూ సంధ్య.

క్రిష్ణ ఈ మాటల్ని విని వాడివెనక్కి పరిగెత్తి వెళ్ళి వాడి కాలరు పట్టుకు ఆపాడు.

"శ్శై.....శ్శై.....ప్ఫో...శ్మీ.....కొ...న్నా....ర్రా" అన్నాడు సారధి అలిసిపోతూను.

"నోరుముయ్ వెధవాయ్. ఏవండీ అని పిలవ గానే మాట్లాడేసినట్టేన్రా? నీ పరుగూ, హడావిడీ చూసి మిల్కాసింగూ, కృపాల్‌సింగూ గ్రటా అని కేకలేసింది. లాభంలేదురా అబ్బీ! ప్రేమని విత్‌డ్రా చేసుకో ఫోటో కూడా దండగరా!"

"ఒరే ఇవి కాళ్ళుకావు చేతులనుకో. ఇది తప్పించి నువ్వేది చెయ్యమన్నా సరే చేస్తా."

"వ్వ......ఏది నీకంత ధైర్యం లేదురా"

"ఆ అమ్మాయిని చూసేసరికే హడలు పట్టుకుంటే ఏం చెయ్యమంటావ్?"

"బ్రిగిడాకి ఉత్తరం రాయమంటాను."

"రాయాలా మరి."

"......లి మరి"

"సరే"

ఇద్దరూ తంటాలుపడి ఒక ఉత్తరంలాంటిది తయారుచేశారు. దాన్ని సారధిచేతికిస్తే వారం రోజులైనా పోస్టుచెయ్యలే. చివరికి లాభం లేదని క్రిష్ణే ఆ ఉత్తరాన్ని తీసుకుని పోస్టు చేసేశాడు.

ఇక అక్కణ్ణించి రోజుకి ఏభైఅయిదుసార్లు ఉత్తరానికి జవాబులేదేరా అని బావురుమనడం మొదలెట్టాడు. మళ్ళీ సంధ్య అల్లంతదూరాన కని పిస్తే చాలు చెంపకి చెయ్యి అడ్డంపెట్టుకుని మరీ తప్పించుకొనేవాడు.

రెండ్రోజుల తరువాత క్రిష్ణ హడావిడిగా వచ్చేసి పిడుగులాంటి వార్తొటి సారధిచెవిలో వడేశాడు. వీళ్ళు పోస్టు చేసిన ఉత్తరం తిన్నగాపోయి అమ్మాయి నాన్న చేతిలో పడిందట. అది పట్టుకుని సారధికోసం బుర్రమీసాలూ గ్రటా పెద్ద పరంజామాతో ఊరంతా వెదికేస్తున్నాట్ట.

దాంతో హడలువుట్టుకొచ్చింది సారధికి.

"ఎలారా ఏం చెయ్యడం."

"ఆలోచించి చెప్తా ఏం చెయ్యటవోను! ఈలోగా డిఫెన్సు ఆడుతుండు."

క్రిష్ణ సారధిని ఇంత ఆపదనుంచి ఎలా రక్షించ టవోఅని సముద్రంలోకి చూస్తూ ఆలోచిస్తు న్నంతలో.........

అల్లంత దూరాన......

సంధ్యా, సారథీ......

కులాసాగా ఏవో కబుర్లు చెప్పుకుంటూ నవ్వు కుంటూ కనిపించారు.

వాళ్ళని 'డిస్టర్బ్' చెయ్యలేకా, 'సస్పెన్స్' భరించ లేకా మర్నాటివరకూ గడిపాడు క్రిష్ణ.

అసలు సంగతేవిటో చెప్పేముందు సారథి, 'ఫీజా' గ్రటా రద్దుచేయించుకుని దాన్ని చిన్నసైజు పార్టీ కిందికి మార్పించి, అసలుసంగతి బయటపెట్టాడు.

తను రాసిన ఉత్తరం సంధ్యకి సురక్షితంగా చేరి నట్టూ, ఎటొచ్చీ ఆ అమ్మాయి రాసిన ఉత్తరం వాళ్ళ నాన్నగారిచేతిలో పడినట్టూ, అది సంధ్య తను రాసిన కథలోని ఉత్తరం అని 'కోసినట్టూ' బ్రిగిడా ఫాదర్‌కి సారథి ఒక రచయిత అని తెలియటంచేత (సారధి నాన్నగార్కి మీసాలాయన కాఫీ స్నేహి తుడు) కుమారీ రత్నం రాసిన కథలోని పార్టు చూపించ టానికి సారధికోసం వెదుకుతుంటే శర్మ అదంతా చూసి అపార్ధంచేసికొని క్రిష్ణ హెచ్చరించినట్టూ.. కాని ఇక్కడితో కథ ఐపోయింది. ★


# హోమియోపతి గైడు

సుమారు500పే॥ వెలరు॥6-50న.పై.

గ్రంథకర్త: లంక లక్ష్మీనరసింహారావు,బి.ఏ

ప్రభుత్వమువారిచే జరిగింపనున్న హోమియోపతి పరీక్షలకు కూర్చొను విద్యార్థులకు మిక్కిలి ఉపయోగపడు నట్లు వ్రాయబడినది. కాపీలకు:

ఎల్. సూర్యనారాయణరావు, బి ఎ.
రామారావుపేట, కాకినాడ.





# ఐ టెక్స్ (కాటిల్)

కళ్ళ అందాన్ని, కాంతిని పెంపొందించడమేగాక కళ్ళను చల్లగా ఉంచుతుంది.

ఆయుర్వేదశాస్త్రీయపద్ధతిపతియారైంది

## అరవింద్ బింది కుంకుం

చాదు కున్నితమైన కువాసనతో వ్యక్తిగతాభిరుచులకు సరిపడునట్లు ఆరు రంగులలో లభిస్తుంది.




అరవింద్ లేబొరేటరీస్,
పి. బి. 1415, మద్రాసు-17

తెలంగాణాజిల్లాలు, హైదరాబాదుతప్ప మిగతా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు: మెసర్సు ప్రగతి ఏజెన్సీస్, పులిపాటివారివీధి. విజయవాడ-1.